సత్ఫలితాలిస్తున్న మిషన్ పరివర్తన్

- గాంజా టెస్టింగ్ కిట్లకు పట్టుబడిన 327 మంది
- అవగాహన కల్పించడంతో 321 మందిలో మార్పు
- ఎస్పీ శరత్ చంద్రపవార్

నీలగిరి, సెప్టెంబర్ 28. జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగ నిర్మూలనే లక్ష్యంగా మిషన్ పరివర్తన్ వినూత్న కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తున్నట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. నల్లగొండ జిల్లాను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా జిల్లాలో జరుగుతున్న నేరాలపై సమగ్ర విశ్లేషణ చేసి వాటికి మూలమైన గంజాయిని సమూలంగా నిర్మూలిస్తున్నామని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయం, వినియోగంపై దృష్టి సారించి జిల్లా సరిహద్దు మార్గాల్లో, అంతర్జాతీయ, అంతర్ జిల్లా చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల మాదిరిగా గాంజా టెస్టింగ్ కిట్లు ద్వారా టెస్టులు చేసి చేశామని, దాదాపు 327మంది పట్టుబడ్డారని తెలిపారు. వారిలో మార్పు తీసుకురావడం కోసం కౌన్సెలింగ్ ఇచ్చినట్లు చెప్పారు. మళ్లీ వీరందరికీ రెండవ సారి పరీక్ష నిర్వహించగా 321మందికి నెగెటివ్ వచ్చిందన్నారు. మిగతా ఆరుగురికి మాత్రమే పాజిటివ్ రాగా, వీరికి కామినేని హాస్పిటల్‌లో డి అడిక్షన్ సెంటర్‌కు పంపి ట్రీట్మెంట్, కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై షార్ట్ ఫిల్మ్ ద్వారా జిల్లా వ్యాప్తంగా 471 పాఠశాలలు, కళాశాలల్లో 20వేల మంది విద్యార్థులకు.. 1783 మారుమూల ప్రాంతాల్లో కళా బృందాల ద్వారా వీడియోలు, వాల్ పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించామన్నారు. గంజాయి అమ్మే చిరువ్యాపారులు 21 మందిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

అర్హులైన రైతులందరికీ పట్టాలు అందిస్తాం

- అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్

రైతులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్

తిరుమలగిరి(సాగర్), సెప్టెంబర్ 28 : మండలంలోని భూ సమస్యలపై పైలట్ ప్రాజెక్టులో భాగంగా సర్వే నంబర్ 12, 14, 28, 60, 222లలో కాందీశీకుల, ప్రభుత్వ, అటవీ భూములను జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు ఏ భూములైనా ఖాస్తు కబ్జాలో ఉన్నా పట్టాలు అందిస్తామని, ఇప్పటివరకు చేసిన సర్వే గురించి చర్చించి, చేయని సర్వే నంబర్‌లో ఎంజాయ్‌మెంట్ సర్వే చేయాలని సర్వేయర్లకు సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశ్వనాథ సుబ్రహ్మణ్య, ల్యాండ్ రికార్డు ఏడీ శ్రీనివాస్, డీఐ రమణయ్య, నాయకులు మునినాయక్, శ్రీనునాయక్, పరమేశ్‌నాయక్, బిచ్యాలునాయక్, పలువురు సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

వార్డుల వారీగా ఓటరు జాబితా విడుదల

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్28 : 2024 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని 46 గ్రామ పంచాయతీల్లోని 394వార్డుల ఓటర్లు తుది జాబితాను శనివారం ఎంపీడీఓ శేషగిరి శర్మ మండల పరిషత్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 46 గ్రామ పంచాయతీల్లో 54,468 మంది ఓటర్లగానూ 26,887 మంది పురుషులు, 27,574 మంది స్త్రీలు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అస్సెంట్ చెన్నూరి జమాల్ పాషా., ఎంపీఓ రమేశ్, పీఆర్ఏఈ వరలక్ష్మి, పోచయ్య పాల్గొన్నారు.

బుడగ జంగాలపై వేధింపులు ఆపాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం

నిరసన వ్యక్తం చేస్తున్న బుడగజంగాలు

మునుగోడు, సెప్టెంబర్28 : గత 30 సంవత్సరాలుగా మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమైన 78 సర్వే నంబర్‌లో బుడగ జంగాలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని, చండూరు ఆర్డీఓ, మునుగోడు తాసీల్దార్ వారి గుడిసెలను తొలగిస్తామని భయభ్రాంతులు చేయడాన్ని మానుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం బుడిగజంగాలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ పత్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయం ఇచ్చిన పర్మిషన్ లెటర్లు, ఇంటిపన్ను రసీదులు ఉన్నాయని, వారిని ఖాళీ చేయాలని బెదిరించడం తగదన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, తిర్పారీ వెంకటేశ్వర్లు, ముత్తయ్య, శంకర్, తిరుపతయ్య, బుడగ జంగాల కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

యూత్ ఫెస్ట్ 5కే రన్‌లో జిల్లాకు ప్రథమ స్థానం

నీలగిరి, సెప్టెంబర్ 28 : అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్డులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి 5కే రన్ పోటీల్లో నల్లగొండ నుంచి పాల్గొన్న వంగల ధనుశ్ ప్రథమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ హైమావతి చేతుల మీదుగా ధనుశ్ రూ. 35వేల నగదుతోపాటు మెమెంటోను అందుకున్నారు. ఈ సందర్భంగా జిలా వైద్యారోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మేనేజర్ సుధాకర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

రెండు గేట్ల ద్వారా మూసీ నీటి విడుదల

మూసీ ప్రాజెక్టు గేట్ల ద్వారా దిగువకు వెళుతున్ననీరు

కేతేపల్లి, సెప్టెంబర్ 28 : మూసీ ప్రాజెక్టుకు వరద కొనసాగుతుండడంతో శనివారం రెండు గేట్ల ద్వారా నీటిని దిగువకు వదిలారు. కుడి కాల్వకు 192.60, ఎడమ కాల్వకు 216.67 క్యూసెక్కుల నీరు వెళ్తున్నది. ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి 3120.23 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా గేట్ల ద్వారా 2590.95 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ఇల్లు అమ్మబడును
సూర్యాపేట 60Ft రోడ్డులో BN విగ్రహం దగ్గర, 1100 గజాల తూర్పు, ఉత్తర, దక్షిణం రోడ్డు గల ఇల్లు అమ్మబడును, వివరాలకు సంప్ర॥ సెల్:9490637036.

ప్లాటు అమ్మబడును
సూర్యాపేట, తాళ్ళగడ్డలో 356 చ॥గ, (32 ఫీట్స్/100 ఫీట్స్) 3 ఫేస్ రోడ్స్ గల ప్లాట్ అమ్మకమునకు గలదు. చ॥గ॥ 20K ఆసక్తి గలవారు సంప్ర॥9666592626.

NLG-
BUSINESS OFFER
★పెట్టుబడి పెట్టండి.. ప్రతిరోజూ సాయంత్రం లాభాలు పొందండి... వ్యాపారం చేయాలనుకునే వారికి అవకాశం. ఆఫీస్: ఎల్.బి.నగర్, హైదరాబాద్. 8897651635.
NT-338767

NLG-
WANTED PLOTS
★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

BUSINESS OFFER
★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

PLOT FOR SALE
★అబ్దుల్లాపూర్‌మెట్, లస్కర్‌గూడ, ఫిలింసిటీకి ప్రక్కన 100, 200 గజాల ప్లాట్ అమ్మబడును (నో బ్రోకర్స్). ఆసక్తిగలవారు సం॥ 9390189907.
NT-332596

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అక్టోబర్ 17నుంచి సయ్యద్ లతీఫ్ షావలీ ఖాద్రి ఉర్సు

- ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి
- మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

ఉర్సు సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

రామగిరి, సెప్టెంబర్ 28 : మత సామర్యసానికి ప్రతీకగా నిలిచే నల్లగొండ నడిబొడ్డున ఉన్న సయ్యద్ లతీఫ్ షావలీ ఖాద్రి దర్గా ఉర్సు అక్టోబర్ 17న ప్రారంభమవుతుందని, ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దర్గా మెట్ల వద్ద శనివారం నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దర్గా ఉర్సు కోసం, మరమ్మతులకు రూ. 9లక్షలు కేటాయించామన్నారు. దాదాపు 30 రోజుల సాగే ఉర్సులో భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్‌గౌడ్, కౌన్సిలర్స్ నవీన్‌గౌడ్, సయ్యద్ సమద్, ఫసద్ అలీబాబా, మహబూబ్ అలీ(ఇంతియాజ్), కొమ్ము శంకర్, సీపీఎం నాయకులు సయ్యద్ హాశం, ఉర్సు కమిటీ ఉపాధ్యక్షుడు సయ్యద్ జాఫర్, ఇంతియాజ్ హుస్సేన్, మిలాద్ కమిటీ ప్రెసిడెంట్ మసీ ఉద్దీన్ , ముతవల్లీలు సయ్యద్ రషీద్‌ఖాద్రి, సయ్యద్ సమీ ఉల్లాఖాద్రి, సల్మాన్ ఖాద్రి, సుఫీయాన్ ఖాద్రి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ఆస్తి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

నీలగిరి : నల్లగొండ పట్టణ అభివృద్ధి కోసం ప్రజల నుంచి రావాల్సిన ఆస్తి పన్ను, నీటి పన్నుల వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, అందుకు మున్సిపల్ కౌన్సిలర్లు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నల్లగొండ మున్సిపాలిటీ సమావేశం శనివారం కౌన్సిల్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులకు ఎక్కడ కూడా అడ్డు చెప్పొద్దని, వసూళ్లకు సహకరించాలని తెలిపారు. పట్టణంలో రూ.55 కోట్లతో సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని, మరో రూ.234 కోట్ల పనులకు ఆమోదం వచ్చిందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కూలిన సిస్టర్న్ గోడకు తాత్కాలిక మరమ్మతులు

కూలిన గోడకు తాత్కలిక మరమ్మతులు చేపడుతున్న ఇరిగేషన్ అధికారులు

పెద్దఅడిశర్లపలి, సెప్టెంబర్ 28 : ఏఎమ్మార్పీ ప్రాజెక్టులో కీలక భాగమైన కూలిన సిస్టర్న్ గోడకు తాత్కాలిక మరమ్మతులు శనివారం ప్రారంభించారు. ఇటీవల నాలుగో మోటారు ప్రారంభించడంతోపాటు వరుసగా కురిసిన వర్షాలకు గోడ కింద మట్టి భాగం కుంగి ప్యారాఫిట్ వాల్ 1 కిలోమీటర్ వద్ద కూలిపోయింది. దీంతో ఇరిగేషన్ అధికారులు కూలిన గోడ రాళ్లను తొలగించి మట్టితో బస్తాలను నింపి కట్టకు భారం పడకుండా తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్నారు. 0.30 టీఎంసీ సామర్థ్యంతో 247 ఎఫ్ఆర్ఎల్‌కు పూర్తి లెవల్ ఎగువన గోడ కూలడంతో మరమ్మతులు చేపడుతున్నారు. డీఈ నాగయ్య శనివారం మరమ్మతులు పరిశీలించారు. శాశ్వత మరమ్మతులకు అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు ఆయన తెలిపారు.

చెర్వుగట్టులో టూరిజం హోటల్ నిర్మాణానికి స్థల పరిశీలన

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 28 : మండలంలోని చెర్వుగట్టు గ్రామ శివారులో ఉన్నటువంటి సర్వే నంబర్ 280లో ప్రభుత్వ భూమిని శనివారం ఇన్‌చార్జి ఆర్డీఓ శ్రీదేవి పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు చెర్వుగట్టుకు వచ్చే పర్యాటకుల సౌకర్యార్థం టూరిజం హరిత హోటల్‌ను నిర్మించనున్నట్లు తెలిపారు. టూరిజం జనరల్ మేనేజర్ ఉపేందర్ రెడ్డి, తాసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ తరుణ్ పాల్గొన్నారు.

దసరా గుడి నిర్మాణానికి భూమి పూజ

నార్కట్‌పల్లి : పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన ఉన్న దసరా గుడి(గద్దె)కి ఆర్టీసీ అధికారులు స్థలం ఇవ్వడంతో శనివారం గ్రామ పెద్దలు గుడి నిర్మాణానికి భూమి పూజ చేశారు. స్థలం ఇచ్చినందుకు ఆర్టీసీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. .

ప్రభుత్వ విద్య బాగుపడితేనే విద్యలో అంతరాలు తొలగిపోతాయి

ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న నర్సిరెడ్డి

శాలిగౌరారం, సెప్టెంబర్ 28 : ప్రభుత్వ విద్యారంగం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రభుత్వ విద్య బాగుపడితేనే విద్యలో అంతరాలు తొలగిపోతాయని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. మండలంలోని మాధారం కలాన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పని చేస్తూ పదవీ విరమణ పొందిన బుగ్గోజు రామలింగాచారి సన్మాన కార్యక్రమం శనివారం స్థానిక పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపించి ప్రభుత్వ పాఠశాలలను బోలిపేతం చేయాలని కోరారు. పాలకుర్తి కృష్ణమూర్తి, పెరుమాండ్ల వెంకటేశం, యాట మధుసూదన్‌రెడ్డి, ఎంఈఓలు మందుల సైదులు, నాగయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బంది ఆరోగ్యంపై దృష్టిపెట్టాలి

త్రిపురారం, సెప్టెంబర్ 28 : ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని త్రిపురారం పీహెచ్‌సీ వైద్యుడు రమావత్ శంకర్ అన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని అంజనపల్లి, నీలాయగూడెం, త్రిపురారం గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేంద్రకుమార్, సీహెచ్ఓ మాతంగి వెంకయ్య, హెల్త్ అసిస్టెంట్ పుట్ట గోపాల్‌రెడ్డితోపాటు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మునుగోడు నూతన మండల ఏఈఓగా రవీందర్

ఏఈఓను రవీందర్‌ను సన్మానిస్తున్న మండల ప్రైవేటు యాజమాన్యాలు

మునుగోడు, సెప్టెంబర్28 : మునుగోడు మండల నూతన ఏఈఓగా బాధ్యతలు స్వీకరించిన కత్తుల రవీందర్‌ను శనివారం మండలంలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రైవేటు పాఠశాలలు కృషిచేయాలని యాజమాన్యాలకు సూచించారు.

సృజనాత్మకతతో వ్యవహరిస్తే సినిమా రంగంలో అవకాశాలు

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ తెడ్ల ధనుంజయ

మిర్యాలగూడ, సెప్టెంబర్ 28: యువతీ, యువకులు సృజనాత్మకతతో వ్యవహరిస్తే సినిమా రంగంలో గొప్ప అవకాశాలు దక్కుతాయని విజేత కళాశాల ప్రిన్సిపాల్ తెడ్ల ధనుంజయ అన్నారు. మిర్యాలగూడలోని విజేత డిగ్రీ కళాశాలలో శనివారం టీవీ ప్రభాకర్ నేతృత్వంలో రూపుదిద్దుకున్న రామ్‌నగర్ బన్ని సినిమా ప్రోమో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత సరైన మార్గదర్శకాలు లేక ఆందోళనలో ఉన్నారని, తమ కళాశాలలో చదివే విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలే కాకుండా వినోదరంగంలో రాణించడానికి అవసరమైన వనరులు ఉన్నాయని తెలిపారు. టీవీ ప్రభాకర్ మాట్లాడుతూ తన జీవితంలో నాటకరంగంలో రాణించడానికి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని అన్నారు. తన వారసుడిగా తన కుమారుడు హీరోగా నటించడం పట్ల ఆనందంగా ఉందని తెలిపారు. హీరో చంద్రహాస్ అక్టోబర్ 4న విడుదలయ్యే తన సినిమాను అందరూ వీక్షించి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో పారామెడికల్ ప్రిన్సిపాల్ బాలకృష్ణ, సినిమా బృందం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కవి గుర్ర జాషువా జయంతి

మిర్యాలగూడ రూరల్ : జాషువా చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్28 : పేదల కవి గుర్ర జాషువా జయంతి వేడుకలను శనివారం మండల పరిధిలోని జప్తివీప్పగూడెం హైస్కూల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శిరీష జాషువ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల వైపు నిలబడి వారి బాధలను తన కలం ద్వారా జాలువర్చిన కవి జాషువ అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు గుడిపాటి కోటయ్య, వై.దామోదర్‌రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మాధవి, జల్‌రాం, చంద్రకళ, రవి పాల్గొన్నారు.

ర్రం జాషువా జయంతి

హాలియా : హాలియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనూ గుర్రం జాషువా జయంతిని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ గుండా కృష్ణమూర్తి హాజరై జాషువా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాషువా తన రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించారన్నారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దాస వెంకన్న, ముడుసు ప్రకాశ్, పీఆర్‌టీయూ, యూటీఎఫ్, తపస్ ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు.

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

నీలగిరి, సెప్టెంబర్ 28. నల్లగొండ పట్టణంలో చైన్ స్నాచర్ హల్‌చల్ చేస్తూ ఓ మహిళ మెడలో రెండు తులాల బంగారు గొలుసును చోరీ చేశారు. నల్లగొండ వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేకర్‌రెడ్డి తెలిసిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి నల్లగొండ పట్టణంలోని ముషంపల్లి రోడ్డులో మారుతినగర్‌కు చెందిన గడ్డం కమలమ్మ ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తి అమె వెంట నడుచుకుంటూ వచ్చి మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసు లాక్కొని వెళ్లిపోయాడు. దీంతో మహిళ శనివారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి అక్కడి ప్రాంతాల్లో సీసీ టీవీ పుటేజీలను పరిశీలిస్తున్నట్లు సీఐ తెలిపారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వస్తున్నట్లు అనుమానం వస్తే వెంటనే డయల్ 100కు కాల్ చేయాలని కోరారు.

పీఆర్‌టీయూ జిల్లా కార్యవర్గంలో పలువురికి చోటు

నిడమనూరు, సెప్టెంబర్ 28 : జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన పీఆర్‌టీయూ-టీఎస్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికల్లో మండలంలోని పలువురికి చోటు దక్కింది. జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా వి.రాములు (జడ్పీహెచ్ఎస్ ఎర్రబెల్లి), అమిరెడ్డి వెంకట్ రెడ్డి (ఎంపీపీఎస్ -ముకుందాపురం), జిల్లా ఉపాధ్యక్షులుగా ఎల్. శ్రీధర్ (జడ్పీహెచ్ఎస్-ఊట్కూరు), రవికాంత్ రెడ్డి (ఎంపీపీఎస్-వెనిగండ్ల), జిల్లా కార్యదర్శులుగా జె. మల్లారెడ్డి (జడ్పీహెచ్ఎస్-ఎర్రబెల్లి), పి.నాగయ్య(ఎంపీపీఎస్-తుమ్మడం), జిల్లా మహిళా కార్యదర్శి కె.శ్యామల (ఎంపీపీఎస్-గుంటిపల్లి), జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎన్. శ్రీహరి (ఎంపీపీఎస్-సోమవారి గూడెం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండ లం నుంచి జిల్లా కార్యవర్గంలోకి ఏకగ్రీవంగా ఎన్నికైన పలువురు ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ-టీఎస్ మండల శాఖ అధ్యక్షుడు పాంపాటి శ్రీనివాసులు అభినందనలు తెలిపారు.

ఆర్టీసీ లాజిస్టిక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండ సిటీ, సెప్టెంబరు 28 : ఆర్టీసీ నిర్వహిస్తున్న కార్గో సెంటర్లను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని రీజియన్ లాజిస్టిక్ ఏటీఎం రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 7 డిపోల పరిధిలో 50 కార్గో సెంటర్లు అందుబాటులో ఉన్నాయని, వాటి ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు సేవలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

వీధి కుక్కల పట్టివేత

చందంపేట, సెప్టెంబర్ 28 : దేవరకొండ మున్సిపల్ శాఖ అధికారులు రోడ్లపై తిరిగే వీధి కుక్కులను శనివారం పట్టుకుని వ్యాక్సినేషన్ ప్రక్రియ కొనసాగించినట్లు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ తెలిపారు. వీధి కుక్కలను యానిమల్ బర్న్ కంట్రోల్ సెంటర్‌కు తరలించి వ్యాక్సినేషన్ ఇప్పించి కుక్కల ఆరోగ్య మెరుగు పడిన తర్వాత తిరిగి వదిలేస్తామని చెప్పారు. ఐదు రోజులకు ఒకసారి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పెంపుడు కుక్కల యాజమానులు తమ కుక్కలకు బెల్టులు పెట్టాలని, ఆవి బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

మాడ్గులపల్లి ఎస్ఐగా కృష్ణయ్య

మాడ్గులపల్లి, సెప్టెంబర్ 28 : మండల నూతన ఎస్ఐగా ఎస్. కృష్ణయ్య శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన శోభన్‌బాబు నల్లగొండ వీఆర్‌కు వెళ్లగా మిర్యాలగూడ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్.కృష్ణయ్య మాడ్గులపల్లికి బదిలీపై వచ్చారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

తిప్పర్తి, సెప్టెంబర్ 28 : వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం మండల శివారులోని డీ40 కాల్వ వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వాహనం ఢీ కొట్టడంతో తల, చాతి, కాళ్లు, చేతులకు బలమైన గాయాలు తగిలి మృతి చెందాడు. తిప్పర్తి పంచాయతీ సెక్రటరీ అక్కి నర్సింహస్వామి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ జమాల్ తెలిపారు.

లోక్ అదాలత్ తీర్పు అంతిమం

- జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి నాగరాజు

పలు కేసులు పరిష్కరించి తీర్పు పత్రాలు అందిస్తున్న ప్రధాన న్యాయమూర్తి నాగరాజు తదితరులు

రామగిరి, సెప్టెంబర్ 28: లోక్ అదాలత్‌లో రాజీపడిన కేసుల్లో అప్పీలు ఉండదని, లోక్ అదాలత్ తీర్పు అంతిమమని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు తెలిపారు. నల్లగొండ జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవాధికార సంస్థలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ఆయన ప్రారంభించి మాట్లాడారు. కక్షిదారుల సమ్మతిపై అదాలత్‌లో తమ కేసులను రాజీచేసుకోవచ్చన్నారు. దీంతో కక్షిదారులకు సమయం, ధనం ఆదా అవుతుందని తెలిపారు. అనంతరం పలు రకాల కేసులను పరిష్కరించి తీర్పులు అందజేశారు. కార్యక్రమంలో న్యాయ మూర్తులు సంపూర్ణ ఆనంద్, రోజారమణి, దుర్గాప్రసాద్, కవిత, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.దీప్తి, సీనియర్ సివిల్ జడ్జి తేజో కార్తీక్, శిరీష, సౌందర్య, డిఫెన్స్ న్యాయవాదులు నిమ్మల భీమార్జున్ రెడ్డి, లెనిన్‌బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

రాజీ పడితే ఇరువర్గాలు గెలిచినట్లే : జడ్జి ఆరిఫ్

జూనియర్ సివిల్ కోర్టులో లోక్ అదా